

ఆయిల్ పామ్ గెలల విక్రయాలు షురూ

- అంకాపూర్, తిమ్మాపూర్, నందిపేట్, బోధన్, రాంపూర్, రేంజల్‌లో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

సుభాష్‌నగర్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఆయిల్ పామ్ గెలల కొనుగోలు మొదలు చేసినట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. జిల్లాలోని అంకాపూర్, తిమ్మాపూర్, నందిపేట్, బోధన్, రాంపూర్, రేంజల్‌లలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును వివిధ రకాల సబ్సిడీలతో సాగును ప్రోత్సహించిందని తెలిపారు. నాలుగు సంవత్సరాల తర్వాత నిరంతర ఆదాయం వస్తుందని తెలిపారు. మొక్కలకు 90 శాతం రాయితీ కింద కేవలం ఒక ఎకరానికి 1000 రూపాయల చొప్పున జిల్లా ఉద్యాన పట్టుపరిశ్రమ అధికారి నిజామాబాద్ పేరిట డీడీ చెల్లిస్తే 50 మొక్కలు అందిస్తామని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఆయిల్‌పామ్‌లో అంతర పంటల సాగు చేసినందుకు ఎకరానికి

మిగతా 8వ పేజీలో...



కాల్పోల్ గ్రామంలో వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో రాజశ్రీ

జ్వర పీడితులు ధైర్యంగా ఉండాలి

- వైద్యశిబిరాలు ఏర్పాటుచేసి మందులు అందిస్తాం
- ఏ సమస్య వచ్చినా అధికారులను సంప్రదించాలి
- ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి
- కాల్పోల్ తండావాసులతో డీఎంహెచ్‌వో రాజశ్రీ

మోపాల్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): జ్వరాలతో బాధపడుతున్న వారు ఆందోళన చెందవద్దని ధైర్యంగా ఉండాలని డీఎంహెచ్‌వో రాజశ్రీ అన్నారు. మండలంలోని కాల్పోల్ తండాలో డెంగీతో మంచం పట్టిన బాధితులను ఆదివారం జిల్లా వైద్యాధికారి రాజశ్రీ సందర్శించి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వారం రోజుల పాటు కాల్పోల్ తండాలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహిస్తామని, ఎవరికి ఏ సమస్య వచ్చినా.. వెంటనే అక్కడున్న అధికారులను సంప్రదించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను గిరిజనులకు వివరించారు. తండాలో నివసిస్తున్న ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఇళ్లలో నీటి నిలువ లేకుండా చూడాలని కోరారు. ఆమె వెంట డిప్యూటీ డీఎంహెచ్‌వో, మలేరియా అధికారి తుకారాం రాథోడ్‌తో పాటు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ముదక్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

పాఠశాలలకు రాకుండా.. విద్యార్థులకు పాఠాలు బోధించకుండా బడులకు గైర్హాజరవుతున్న ఉపాధ్యాయులను గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఉపాధ్యాయుల హాజరుశాతంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై చర్యలకు ఉపక్రమిస్తోంది. ఇందుకోసం ఫేస్ రికగ్నైజ్డ్ అటెండెన్స్ విధానానికి (ఎఫ్‌ఆర్‌ఎస్) శ్రీకారం చుడుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలతోపాటు ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని భావిస్తోంది.



ఇకపై ఉపాధ్యాయుల ముఖ హాజరు



- డుమ్మా టీచర్లకు చెక్ పెట్టేందుకు విద్యాశాఖ యత్నం
- ఫేస్ రికగ్నైజేషన్ అటెండెన్స్ విధానం అమలుకు కసరత్తు
- ఉపాధ్యాయుల హాజరు పక్కాగా ఉండేలా విద్యాశాఖ చర్యలు
- ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా అడుగులు
- ఉపాధ్యాయ సంఘాల్లో భిన్నాభిప్రాయాలు

నిజామాబాద్, జూలై 20 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసే దిశగా విద్యాశాఖ మరో అడుగు ముందుకు వేయనుంది. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల హాజరు పక్కాగా ఉండేలా ముఖ హాజరు (ఫేస్ రికగ్నైజేషన్ అటెండెన్స్)ను ప్రవేశపెట్టేందుకు కసరత్తు చేస్తోంది. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు చాలా మంది విధులకు డుమ్మా కొడుతూ సక్రమంగా విధులు నిర్వహించడం లేదనే ఆరోపణల నేపథ్యంలో విద్యాశాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో డీఎస్ఈ-ఎఫ్ఆర్ఎస్ యాప్ ద్వారా విద్యార్థుల హాజరు, నమోదు తదితర వివరాలను నమోదు చేస్తున్నారు. రెండు సంవత్సరాలుగా పాఠశాలల్లో ఉపాధ్యాయులు ట్యాబ్‌లు, మొబైల్స్ ద్వారా ఈ యాప్‌లో విద్యార్థుల వివరాలను నమోదు చేస్తున్నారు. గతంలో జియో అటెండెన్స్ ద్వారా ఉపాధ్యాయుల హాజరును నమోదు చేయగా కరోనా అనంతరం ఆ విధానం మరుగున పడింది. బయోమెట్రిక్ ద్వారా ఉపాధ్యాయుల హాజరును నమోదు చేసినప్పటికీ సరైన పర్యవేక్షణ లేక ఉపాధ్యాయ సంఘాల ఒత్తిడితో జియో అటెండెన్స్ విధానాన్ని నిలిపివేశారు. నెట్‌వర్క్ సమస్యలు, యంత్రాల సమస్యల వల్ల జియో అటెండెన్స్ విధానాన్ని పక్కనపెట్టారు. జిల్లాలో 2022లో జియో అటెండెన్స్ విధానాన్ని ప్రవేశపెట్టినప్పటికీ కొన్ని రోజులు మాత్రమే ఈ ప్రక్రియ కొనసాగింది. ఈ విధానం కొనసాగిన రోజుల్లో ఉపాధ్యాయులు ఖచ్చితంగా పాఠశాలలకు హాజరయ్యారు. బయోమెట్రిక్ విధానం వల్ల అటెండెన్స్ ఆధారంగానే వేతనాలు ఇచ్చారు. అప్పటి కలెక్టర్ నారాయణరెడ్డి, విద్యాశాఖ అధికారులు సైతం ఈ విషయంలో సీరియస్‌గా ఉండి జియో అటెండెన్స్ విధానాన్ని అమలు చేసిన కాలక్రమేనా ఎన్నికలకు ముందు ఉపాధ్యాయ సంఘాల ఒత్తిడితో ఈ విధానాన్ని నిలిపివేశారు. ప్రస్తుత ప్రభుత్వం, విద్యాశాఖ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం దిశగా ముందడుగు వేస్తూ ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని అమలు చేసేందుకు కసరత్తులు చేస్తున్నట్లు తెలుస్తోంది.

మిగతా 8వ పేజీలో...

ముఖ హాజరు విధానాన్ని స్వాగతిస్తున్నాం..
: వెనిగళ్ల సురేష్, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు



విద్యాశాఖ ఉపాధ్యాయుల హాజరుపై అమలు చేయనున్న ముఖ హాజరు విధానాన్ని టీపీటీఎఫ్ సంఘం స్వాగతిస్తోంది. ఇప్పటికే ప్రభుత్వ ఉపాధ్యాయులు విధులకు డుమ్మా కొడుతున్నారనే అపవాది ఉన్న నేపథ్యంలో విద్యాశాఖ ఈ విధానాన్ని తీసుకురావడం హర్షనీయం. ఈ నూతన విధానం వల్ల ప్రభుత్వ విద్య మరింత బలోపేతం అవుతుంది.

ముఖ హాజరు ఉండాల్సిందే..
: గంగాధర్, యుటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి



ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అమలవుతున్న ముఖ హాజరు విధానం ఉపాధ్యాయులకు కూడా అమలు చేస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు లేక చాలా పాఠశాలలు మూసివేసే దిశగా ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెరగాలంటే ఈ విధానాన్ని అమలు చేయాలి.

పేద విద్యార్థినులకు వరం.. కస్తూర్బా పాఠశాలలు

- 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు ఇంగ్లిష్ బోధన
- హాస్టల్ వసతి, పౌష్టికాహారం, నాణ్యమైన విద్య
- అధునాతన వసతులతో డిజిటల్ క్లాస్ రూంలు

7

పచ్చదనం, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి

- పట్టణ పరిశుభ్రతే లక్ష్యంగా.. వంద రోజుల యాక్షన్ ప్లాన్
- ప్రతిరోజూ ఓ కార్యక్రమంతో ప్రజల్లోకి నూతన కమిషనర్

7



హెల్త్ సెంటర్ చుట్టూ పెరిగిన పిచ్చిమొక్కలు

లక్షలు వెచ్చించారు.. లక్షణంగా వదిలేశారు!

- టీయూలో వృథాగా నూతన భవనాలు
- పట్టించుకోని అధికారులు

డిచ్‌పల్లి, జూలై 20 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ విశ్వవిద్యాలయంలో రెండు దశాబ్దాల క్రితం నిర్మించిన భవనాలు వృథాగా ఉంటున్నాయి. లక్షల రూపాయలు ఖర్చు పెట్టి నిర్మించిన ఈ భవనాలు వినియోగంలో లేక అధ్వానంగా మారుతున్నాయి. విశ్వవిద్యాలయంలోని క్యాంటిన్, గెస్ట్‌హౌజ్, హెల్త్ సెంటర్, వీసీ నివాస భవనం వృథాగా దర్శనమిస్తున్నాయి. దీంతో రాత్రివేళల్లో భవనాల వద్ద సమీప తండాకు చెందిన కొందరు యువకులు మద్యం తాగుతున్నట్లు సమాచారం. ఇప్పటికైనా టీయూ వీసీ యాదగిరి రావు వీటిని కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘ నాయకులు కోరుతున్నారు.



ప్రారంభానికి నోచుకోని టీయూలోని గెస్ట్ హౌజ్



మెండోరాలో నారు ఎండుముఖం పట్టడంతో ట్యాంకర్ల ద్వారా నీటిని పారిస్తున్న రైతు అశోక్

తడారిన నారు మడులు

- జిల్లాలో వానలు లేక ఎండుతున్న పంటలు
- ట్యాంకర్ల సహాయంతో పంటను కాపాడుకుంటున్న రైతులు

మెండోర, జూలై 20 (ఆంధ్రజ్యోతి): తడిలేక నారు పోసిన మడులు ఎండిపోతున్నాయి. వానలు లేక నారును రక్షించేందుకు రైతులు ట్యాంకర్లలో నీటిని తీసుకువచ్చి పంటను కాపాడుకుంటున్నారు. ఆదివారం మెండోరలో మాకూరి అశోక్ అనే రైతు ఎకరంలో వరి వేశాడు. వర్షాలు లేక పొలం ఎండుముఖం పట్టడంతో ఒక్కో ట్రాక్టర్ ట్యాంకర్‌కు రూ.500 చెల్లిస్తూ రెండు ట్యాంకర్లతో ఎకరం పొలంలో నీటిని పోస్తూ పంటను రక్షించుకుంటున్నాడు.



వేల్పూర్‌లో బీరప్ప, కామరాతి దేవతమూర్తుల వద్దకు నైవేద్యాలతో వెళ్తున్న మహిళలు

ఘనంగా బోనాలు

- జిల్లాలో భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ
- డప్పు వాయిద్యాలతో ఘనంగా బోనాల ఊరేగింపు
- ఆకట్టుకున్న పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు
- పలు కులసంఘాల ఆధ్వర్యంలో బోనాల సమర్పణ
- వానలు సమృద్ధిగా కురవాలని, ప్రజలు ఆయురారోగ్యంగా ఉండాలని భక్తుల మొక్కులు

(6, 8వ పేజీల్లో...)



కార్పొరేషన్‌పై కాంగ్రెస్ గురి

- ప్రత్యేక శ్రద్ధ పెట్టిన పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్
- త్వరలో డివిజన్ అధ్యక్షుల ఎంపిక
- కాంగ్రెస్ నగర నూతన కార్యవర్గం ఎన్నికకు కసరత్తు

నిజామాబాద్, జూలై 20 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ముఖ్యంగా నగర పాలక సంస్థ ఎన్నికలపై ఆయన ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు తెలుస్తోంది. ఈ మేరకు పార్టీ శ్రేణులకు ఆయన స్పష్టమైన సందేశాలు పంపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. టీపీసీసీ అధ్యక్షుడిగా తన సొంత జిల్లాలోని ఇదివరకు తాను ప్రాతినిధ్యం వహించిన అర్బన్ నియోజకవర్గ నగర పాలక సంస్థ ఎన్నికల్లో గెలుపే దిశగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేసేలా ఆయన ఇప్పటికే కసరతు చేస్తున్నట్లు తెలుస్తోంది. తన సొంత జిల్లా గతంలో తాను ఎమ్మెల్యేగా పోటీ చేసిన నిజామాబాద్ నగర పాలక సంస్థపై కాంగ్రెస్ జెండా ఎలాగైనా ఎగరవేయాలని ఆయన కృతనిశ్చయంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే గత అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్ అర్బన్ నుంచి పోటీ చేసిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో పాటు నగర ముఖ్య నాయకులతో మహేష్‌కుమార్‌గౌడ్ పలు దఫాలుగా సమావేశాలు నిర్వహించినట్లు తెలుస్తుంది. ఒకటి రెండు నెలల్లో కార్పొరేషన్ ఎన్నికలు జరిగే అవకాశం ఉండటంతో ఎలాగైనా ఈ సారి అత్యధిక స్థానాలు గెలిచి మేయర్ స్థానాన్ని గెలుచుకునేందుకు టీపీసీసీ చీఫ్ రంగంలోకి దిగినట్లు ప్రచారం జరుగుతోంది. తనను కలిసేందుకు హైదరాబాద్ వెళ్తున్న నాయకులకు ఆయన పదే పదే ఈసారి కార్పొరేషన్ ఎన్నికల్లో గెలవాలని చెబుతున్నట్లు నాయకులు, కార్యకర్తలు చెబుతున్నారు. గతంలో జిల్లాకు చెందిన టీపీసీసీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ 2005లో మున్సిపాలిటీగా ఉన్న నిజామాబాద్‌ను కార్పొరేషన్‌గా మార్చి కార్పొరేషన్‌పై కాంగ్రెస్ జెండా ఎగరవేశారు. ప్రస్తుతం టీపీసీసీ చీఫ్‌గా ఉన్న మహేష్‌కుమార్‌గౌడ్ సైతం నగర పాలక సంస్థపై కాంగ్రెస్ జెండా ఎగరవేసేందుకు శాయశక్తులా ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. త్వరలోనే నగరంలోని డివిజన్‌లకు అధ్యక్షుల నియామకంతో పాటు నగర కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసేందుకు కసరత్తులు చేస్తున్నారు.

త్వరలో డివిజన్ కమిటీలు, నగర కార్యవర్గం..

నిజామాబాద్ నగరంలో ఉన్న 50 డివిజన్‌లకు త్వరలో అధ్యక్షులను నియమించడంతో పాటు డివిజన్ కమిటీలను వేసేందుకు పార్టీ కసరత్తు చేస్తోంది. సీనియర్ నాయకులకు డివిజన్ బాధ్యతలు అప్పగించేందుకు పార్టీ అధిష్ఠానం ఇప్పటికే పరిశీలకుల ద్వారా అభిప్రాయాలను సేకరించింది. పలు దఫాలుగా సీనియర్ నాయకులతో, ఎన్నికల అనుభవం ఉన్న నాయకులతో పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్, షబ్బీర్ అలీ, ఇతర ముఖ్య నేతలు ఇప్పటికే మంతనాలు జరిపినట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వచ్చేలోగా డివిజన్ అధ్యక్షులతో పాటు నూతన నగర కాంగ్రెస్ కార్యవర్గాన్ని ఏర్పాటు చేసేందుకు పార్టీ అధిష్ఠానం కసరత్తు చేస్తోంది.

రెండు పర్యాయాలుగా బీఆర్ఎస్ మేయర్..

2005లో నిజామాబాద్ మున్సిపాలిటీ కార్పొరేషన్‌గా మారిన తర్వాత 50 డివిజన్‌లలో ఎన్నికలు నిర్వహించగా కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలుచుకొని మేయర్ స్థానాన్ని కైవసం చేసుకుంది. 50 స్థానాలకు గాను 34 స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది. 2015లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్, ఎంఐఎం పొత్తులో భాగంగా మేయర్ స్థానాన్ని బీఆర్ఎస్ గెలుచుకుంది. 2019లో జరిగిన ఎన్నికల్లోనూ బీజేపీ నగరంలో అత్యధిక స్థానాలు గెలిచిన బీఆర్ఎస్, ఎంఐఎంలు కలిసి మేయర్ స్థానాన్ని గెలుచుకున్నారు. గత పదేళ్లుగా నగర పాలక సంస్థలో కాంగ్రెస్ పార్టీకి తక్కువ సంఖ్యలో కార్పొరేటర్లు ఉన్నారు. గత కార్పొరేషన్ ఎన్నికల్లో కేవలం ఇద్దరు కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ నుం చి గెలువగా ఒకరు బీఆర్ఎస్‌కు వెళ్లారు. ఒకే ఒక్క కార్పొరేటర్ గడుగు రోహిత్ నగరంలో కాంగ్రెస్ పార్టీ తరఫున కార్పొరేటర్‌గా ఉన్నారు.

అసెంబ్లీలో వెనకంజ.. పార్లమెంట్‌లో ఆధిక్యం..

నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో 2009 తర్వాత కాంగ్రెస్ ఎమ్మెల్యే స్థానాన్ని గెలుచుకోలేకపోయింది. దివంగత నాయకుడు,

మిగతా 8వ పేజీలో...

పూర్వవిద్యార్థుల సమ్మేళనం



బోధన్‌లో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

బోధన్,జూలై20(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని మధుమలాంచ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులు ఆదివారం బోధన్ మండలంలోని భవానీపేట్ గ్రామంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. 1991-94 డిగ్రీ బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. తమకు విద్యనందించిన గురువులు విద్యావికాస్ శ్రీనివాస్‌తో పాటు గురువులను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు భవానీపేట్ బాబు, శ్రీధర్, గంగారెడ్డి, చిన్ననాటి మిత్రులు పాల్గొన్నారు. డిగ్రీ కళాశాల చదివిన రోజులను గుర్తు చేశారు. ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా ఒకరినొకరు ఆత్మీయ పలకరింపులు చేసుకుని తమ జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.

చిందు యక్షగాన కళాకారిణికి సన్మానం



కళాకారిణి పులింటి గోదావరిని సన్మానిస్తున్న దృశ్యం

నవీపేట, జూలై 20 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని దర్యాపూర్ కాలనీకి చెందిన చిందు యాక్షగాన కళాకారిణి పులింటి గోదావరిని ఆదివారం కరీంనగర్‌లో ఘనంగా సన్మానించారు. కరీంనగర్‌లోని శ్రీ గౌతమేశ్వర కళా సేవా సంస్థ ఆధ్వర్యంలో శ్రీ ఆర్యాణి సకల కళా వేదికలో జరిగిన కార్యక్రమంలో పులింటి గోదావరిని జాతీయ స్థాయి-2025 భారత్ విభూషణ్ అవార్డుతో సత్కరించారు. కార్యక్రమంలో దూడపాక శ్రీధర్, వైరాగ్యం ప్రభాకర్, డాక్టర్ కే.గీతారెడ్డి, వేణుగోపాల్ రావు, లావణ్య పాల్గొన్నారు.

సాహిత్య కళా సేవా రంగంలో డాక్టరేట్



డాక్టరేట్ అవార్డును అందుకుంటున్న వరలక్ష్మీ

డొంకేశ్వర్ , జూలై 20 (ఆంధ్రజ్యోతి): తొండకూర్ ప్రైమరీ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మీ సాహిత్య కళాసేవారంగంలో డాక్టరేట్ అవార్డు పొందారు. కరీంనగర్ జిల్లాలో ఫిలిం భవన్‌లో జరిగిన జాతీయ స్థాయి 2025 భారతి విభూషన్ అవార్డు ప్రధానోత్సవంలో ఆమెకు డే స్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అవార్డును అందించారు.

'నాందేడ్, తిరుపతి రైలును ఆర్మూర్ స్టేషన్‌లో నిలపాలి'

ఆర్మూర్ టౌన్ , జూలై 20 (ఆంధ్రజ్యోతి): నాందేడ్, తిరుపతి ప్రత్యేక రైలును ఆర్మూర్‌స్టేషన్‌లో ఆగేలా చర్యలు తీసుకోవాలని పీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు పోల వెంకటేష్ ఒక ప్రకటనలో కోరారు. వచ్చే నెలలో ప్రారంభం కానున్న నాందేడ్, తిరుపతి ప్రత్యేక రైలును ఆర్మూర్‌లో ఆగేలా చూడాలని కోరారు.

ఘనంగా బోనాల పండుగ

- మొక్కులు తీర్చుకున్న భక్తులు
- గ్రామాల్లో సందడి
- పలుచోట్ల గ్రామ దేవతల ఊరేగింపు

బోధన్,జూలై20(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్, ఆచన్‌పల్లి తదితర వార్డులతో పాటు బోధన్, సాలూర మండలాల్లోని గ్రామాలలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. బోనాల పండుగ చివరి ఆదివారం కావడంతో అన్ని కుల సంఘాల వారు బోనాల పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. తమతమ ప్రాంతాల నుండి ఆడపడుచులు బోనాలు ఎత్తుకుని అమ్మవారికి ఆలయానికి డప్పులతో ఊరేగింపుగా చేరుకున్నారు. అమ్మవారి ఆలయాల్లో ఒడిబియ్యం నింపి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు సకాలంలో కురువాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుల సంఘాల నాయకులు, ఆయా ప్రాంతాల ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

ముప్కాల్ : మండలంలోని అన్ని గ్రామాలలో ఆషాడమాసం చివరి ఆదివారం కావడంతో గ్రామాల్లో గ్రామ దేవతలకు బోనాలను సమర్పించారు. వలగొడుగుతో, మంగళహారతులతో బోనాలు ఎత్తుకొని పురవీధులగుండా ఎదుర్కోలుగా పోతరాజుల విన్యాసంతో తీసుకువెళ్లి గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. వర్షాలు కురువాలని, పాడి పంటలతో, పిల్ల పాపలు చల్లంగా ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు.

ఆర్మూర్ : ఆర్మూర్ మున్సిపల్ పరిధి పెర్కిట్‌లోని మహలక్ష్మీ కాలనీలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు ఊరేగింపుగా ఆలయానికి వెళ్లి పూజలు చేశారు. ఈ ఏడు వర్షాలు సమృద్ధిగా పంటలు బాగా పండాలని గ్రామ దేవతలకు మొక్కులు సమర్పించారు. అనంతరం వన బోజనాలకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో మహాలక్ష్మీ కాలనీ అభివృద్ది కమిటి అధ్యక్షుడు గణేష్, ఉపాధ్యక్షుడు విజయ్‌కుమార్, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

ఏర్గట్ల : రజకుల ఆరాధ్య దైవమైన మడెలేశ్వర స్వామి వారి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని రజక సంఘం ఆధ్వర్యంలో భోనాల ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో రజక మహిళలు మంగళహారతులతో భోనాల ఊరేగింపు పాల్గొని స్వామి వారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో మునిమాణిక్యం అజయ్, మునిమాణిక్యం కిషన్, సాయి, రాజు, కిషన్, అజయ్, మహేష్, కృష్ణ, నవిన్, వినోద్, భూమేష్, రజక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

రుద్రూరు : మండలంలోని బొప్పాపూర్, రాణంపల్లి, అక్బర్‌నగర్ గ్రామాల్లో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని అన్ని కుల సంఘాల నుండి మహిళలు బోనాలతో డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా గ్రామ దేవతల వద్దకు వెళ్లి బోనాలు, నైవేద్యాలు సమర్పించి మహిళలు మొక్కులు చెల్లించుకున్నారు. పాడి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని మొక్కులు తీర్చుకున్నారు. బొప్పాపూర్ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పట్ల సురేష్, మాజీ జడ్పీటీసీ నారోజి గంగారాం, కుర్మాజీ సాయిలు, బాపూజీ లింగం, సురేందర్, పట్ల సంతోష్, పట్ల స్వామి, నందిగామ కృష్ణ, లచ్చయ్య, కే.గంగారాం, కుర్మాజీ స్వామి, రాణంపల్లిలో బాలరాజ్, సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్ : మండల కేంద్రంలో ఆదివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక మాత ఎల్లమ్మ కు బోనాల పండుగ నిర్వహించారు. అంతకు ముందు గౌడ సంఘం కులస్థులు బోనాలతో డప్పు వాయిద్యాల మధ్య, రేణుక ఎల్లమ్మ ప్రతిమను పల్లకిలో ఉంచి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా వెళ్లారు. అలాగే గ్రామంలోని వివిధ కుల సంఘాల సభ్యులు బోనాల పండుగ సందర్భంగా గ్రామ దేవతలకు జలాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని కుర్మ కుల దైవమైన బీరప్ప, కామరాతి దేవత మూర్తులకు భక్తి శ్రద్ధలతో బోనాలతో నైవేద్యాలు సమర్పించారు. దేవతా మూర్తులను కుర్మ కులస్థులలో పెద్ద కుర్మల ఇంటి నుంచి బీరప్ప ఆలయం వరకు ఆడపడుచులు మంగళ హారతులు, డోలు నగర మోగిస్తు ఊరేగింపుగా శోభా యాత్ర నిర్వహించారు. ఆషాడమాసం తర్వాత రెండో ఆదివారం నైవేద్యాలు సమర్పించడం ఆనవాయితీ. బీరప్ప ఆలయం చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

నవీపేట : మండల కేంద్రంలోని లింగమయ్యగుట్ట కాలనీలో బోనాల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు, బాలికలు తలపై బోనాలను ఎత్తుకుని స్థానిక నల్ల పోచమ్మ ఆలయానికి తరలివెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. పలువురు యువకులు పోతరాజుల వేషధారణ ధరించి అందరిని ఆకట్టుకున్నారు.



పెర్కిట్‌లో ...



ఆచన్‌పల్లిలో బోనం ఎత్తిన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కును అందజేస్తున్న నాయకులు

కమ్మర్‌పల్లి, జూలై 20: (ఆంధ్రజ్యోతి) మం డల కేంద్రానికి చెందిన ఇద్దరు బాధితులకు మంజూరైన 19వేల5వందల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం మండల కాంగ్రెస్ నాయకులు బాధితులకు అందజేశారు. గ్రామానికి చెందిన వంగలక్ష్మీకి 8వేల 5వందలు, కారపు ప్రీతంకు 11వేల రూపాయలు ఆసుపత్రిఖర్చుల నిమిత్తం బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ మంజూరు చేయించినట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో కమ్మర్‌పల్లి పట్టణ అధ్యక్షుడుగణేష్ గౌడ్, నాయకులు సింగిరెడ్డి శేఖర్, నల్ల సాయి కుమార్, కిషన్ గౌడ్, అజారోద్దీన్,దీపక్, శైలేందర్ పాల్గొన్నారు

ఏర్గట్ల : మండల కేంద్రానికి చెందిన నలుగురికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 84 వేల 500 మంజూరు కాగా చెక్కులను ఆదివారం కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా చెక్కుల మంజూ రుకు కృషిచేసిన బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాలసునీల్ కుమార్‌కు లబ్ధిదారులు, కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకుమార్, పన్నాల నర్సారెడ్డి, బద్దం లింగారెడ్డి, గడ్డం జీవన్, దండెవోయిన సాయికుమార్, మునిమాణిక్యం అజయ్, మేకల సాయన్న పాల్గొన్నారు.

నంది పేట : మండలంలోని కుద్వాన్‌పూర్ గ్రామంలో ఆదివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద మహిపాల్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బైండ్ల ప్రశాంత్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేయించిన ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డికి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు హరీష్, నిఖిల్, నాగరాజు, కోట మహేష్, మాజీ సర్పంచ్ ధర్మన్న, బొమ్మ సందీప్, గోజూర్ పోశెట్టి, జావీద్, రుసుల్ పాల్గొన్నారు.

'మడిగెలు కూల్చి మా పొట్టను కొట్టారు'

బోధన్, జూలై 20(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని ఉర్దూఘర్ ఆవరణలో ఉన్న మడిగెలలో తాను కొనసాగిస్తున్న ఐరన్, సిమెంట్ దుకాణం మడిగెలను అధికారులు కూల్చివేయడంతో తన కుటుంబంతో పాటు కూలీలు సైతం రోడ్డున పడ్డారని మడిగెల నిర్వాహకుడు రావూఫ్ అన్నారు. ఆదివారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హైకోర్టు నుంచి స్టే ఉన్నా అధికారులు మడిగెలను కూల్చివేసి ఆర్థిక ఇబ్బందులకు గురి చేశారన్నారు. తన కుటుంబంతో పాటు తన వద్ద పనిచేసే కూలీల కుటుంబాలు కూడా ఆర్థికంగా చిన్నభిన్నం అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాను నిబంధనలకు లోబడి దుకాణం నిర్వహించుకుంటున్నానని, నెల నెల అద్దె కూడా చెల్లిస్తున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రీన్‌బెల్ట్ పేర మడిగెలను కూల్చివేయడం సరికాదన్నారు. తాను న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని వెల్లడించారు.

గ్రామ కమిటీ అధ్యక్షుడికి సన్మానం

భీమ్‌గల్ రూరల్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బాడా భీమ్‌గల్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన మోర్తాడ్ బద్రిని కోట్ల మున్నూర్ కాపు సంఘం సభ్యులు సన్మానించారు. ఈ సంద్భంగా అధ్యక్షుడు బద్రి మాట్లాడుతూ తనపై నమ్మకంతో గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నుకున్న గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలిపారు. బడాభీమ్‌గల్ అభివృద్ధికి కృషి చేస్తానని, అలాగే బడా భీమ్‌గల్ ఎల్లమ్మ ఆలయానికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తానని అన్నారు. కార్యక్రమలో సంఘ పెద్ద కాపులు పెద్దోళ్ల శ్రీకాంత్, తక్కురీ నవీన్, ధనుంజయ్, మోర్తాడ్ గంగాధర్, పెద్దోళ్ల గంగయ్య, మోర్తాడ్ శ్రీను పాల్గొన్నారు.

ఎంబీఏ విద్యార్థులకు వీడ్కోలు



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న నరేందర్‌రెడ్డి

మాక్లూర్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దాస్‌నగర్ గ్రామశివారులో గల విజయ్ రూరల్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం 2025 బ్యాచ్ ఎంబీఏ విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల అంకిత భావం, కృషిని ప్రశంసిస్తు భవిష్యత్తులో విజయం సాధించాలని ఆకాంక్షించారు. సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. కార్యక్రమంలో ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ శ్రీకాంత్, పిన్సిపాల్ డాక్టర్ గణేష్ పాల్గొన్నారు.

అంకాపూర్‌లో మొక్కలు నాటిన గ్రామస్థులు

ఆర్మూర్ , జూలై 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అంకాపూర్‌లో ఆదివారం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామస్థులు మొక్కలు నాటారు. గంగాదేవి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటి ట్రీ గార్డులను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు వినోద్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ కటికే శంకర్, గురడిరెడ్డి సంఘం ఉపాధ్యక్షుడు నారాయణరెడ్డి, పెర్కిట్ చిన్న గంగారెడ్డి, రాజుగౌడ్, రాజారెడ్డి పాల్గొన్నారు.



క్రైం న్యూస్

భిక్కనూరులో బైక్‌ను ఢీకొన్న కారు

భిక్కనూరు, జూలై 20(ఆంధ్రజ్యోతి): బైక్‌పై వెళ్తున్న వ్యక్తిని కారు ఢీకొనడంతో ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన భిక్కనూరు మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... భిక్కనూరుకు చెందిన రాజబోయిన రాజేందర్(50) బైక్‌పై వెళ్తుండగా కారు ఢీకొనడంతో రాజేందర్ తలకు తీవ్రగాయమై రక్తస్రావం కాగా స్థానికులు, పోలీసుల సహాయంతో 108వాహనంలో కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ ప్రథమి చికిత్స చేసిన వైద్యులు మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు రిఫర్ చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అంజనే యులు తెలిపారు.

వ్యవసాయ మోటార్లు దగ్ధం

మోర్తాడ్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): మోర్తాడ్ సబ్‌స్టేషన్ నుంచి కమ్మర్‌పల్లి సబ్‌స్టేషన్‌కు వెళ్లే 33 కేవీ విద్యుత్‌లైన్ వల్ల మోర్తాడ్‌కు చెందిన 26 వ్యవసాయ మోటార్లు కాలి బుగ్గి అయ్యాయని బాధిత రైతులు తెలిపారు. 33 కేవీలైన్‌కు మెయింటనెన్స్ లేకపోవడంతో విద్యుత్ స్తంభాలు వంగాయని, దాని కింద నుంచి వ్యవసాయ తోటల్లో బోర్‌మోటర్లు ఉండడంతో రైతులకు చెందిన 26 పంపుసెట్లు, స్టాటర్లు, వైర్లు పూర్తిగా దగ్ధమయ్యాయని రైతులు తెలిపారు. అయితే విద్యుత్ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. 33 కేవీ లైన్‌ను బాగుచేయలేక, దానికి కింద ఉన్న వ్యవసాయ తోటలకు వెళ్లే లైన్‌ను ఎత్తు తగ్గించారు. అయితే ఖాళీ బుడిదైన 26 పంపు సెట్ల వల్ల సుమారు రెండు లక్షల కు పైగా నష్టపోయామని విద్యుత్ సంస్థ పరిశీలించి నష్టపరిహారాన్ని రైతులకు అందించాలని రైతులు కోరారు.

ఇసుక డంప్ సీజ్

కోటగిరి, జూలై 20(ఆంధ్రజ్యోతి): పొతంగల్ మండలంలో ఇసుక అక్రమ రవాణాపై రెవెన్యూ అధికారులు కొరడా ఝూళిపించారు. ఆదివారం తెల్లవారుజామున మండలంలోని దోమలెడ్గి శివారులో రెండు ఇసుక టిప్పర్లు, పొతంగల్ చెక్‌పోస్టు వద్ద ఇసుక టిప్పర్‌ను తహసీల్దార్ గంగాధర్ పట్టుకున్నారు. మండలంలోని సోంపూర్ గ్రామ శివారులో 15ట్రాక్టర్ల ఇసుక డంప్‌లను సీజ్‌చేశారు. వాహనాలను పట్టుకున్న వారిలో ఆర్ఐ సయ్యద్ హుస్సేన్, రెవెన్యూ సిబ్బంది తదితరులున్నారు.

బాన్సువాడలో వాహన దొంగల అరెస్టు

బాన్సువాడటౌన్ , జూలై 20 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో ద్విచక్ర వాహన దొంగలను హైదరాబాద్‌లోని మియాపూర్ పోలీసులు అరెస్టు చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని డబుల్‌బెడ్‌రూం కాలనీకి చెందిన 5గురు దొంగలు హైదరాబాద్ నుంచి ద్విచక్ర వాహనాలను దొంగిలించి సరిహద్దు రాష్ట్రాల గ్రామాలలో తక్కువ ధరలకే విక్రయించేవారు. అయితే రెండు రోజుల క్రితం మియాపూర్ పోలీసులు బాన్సువాడలో నిందితులను అదుపులోకి తీసుకుని వాహనాల జాడ తెలుసుకున్నారు. వీరివద్ద నుంచి దాదాపు 27 వాహనాలను స్వాధీనం చేసుకుని, అరెస్టు చేసి హైదరాబాద్‌కు తరలించినట్లు సమాచారం.

ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

కామారెడ్డిటౌన్, జూలై 20(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి మండలం శాబ్దిపూర్ గ్రామానికి చెందిన రేకులపల్లి కృష్ణారెడ్డి(56) ఉరివేసుకుని ఆత్మహత్యచేసుకున్నట్లు ఎస్ఐ రంజిత్ తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో కృష్ణారెడ్డి తన ఇంట్లో ఎవరులేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యచేసుకున్నట్లు తెలిపారు. మృతునిభార్య లక్ష్మీ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

ఒమన్‌లో తాళ్లరాంపూర్ వాసి మృతి

ఏర్గట్ల, జులై 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తాళ్ళరాంపూర్ గ్రామానికి చెందిన బక్కూరి జనార్థన్ (45) ఒమన్ దేశంలో రోడ్డుప్రమాదంలో మృతిచెందాడు. వివరాల్లోకి వెళితే జనార్దన్ బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశమైన ఒమన్‌లో గత పదేళ్లగా మున్సిపాలిటీ కంపెనీలో క్లీనింగ్ పని చేస్తున్నాడు. అయితే గత పది రోజులు క్రితం ఒమన్‌లో కారు వేగంగా బూక్కూరి జానార్ధన్‌ను ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. ఒమన్ ఎన్నారైల సహకారంతో జనార్ధన్ పార్థివదేహాన్ని తాళ్ళరాంపూర్‌కు పంపనున్నారు. మృతుడు నిరుపేద కుటుంబానికి చెందినవాడుకావడంతో ప్రభుత్వపరంగా వారికి ఆదుకోవాలని బాధిత కుటుంబసభ్యులు కోరుతున్నారు.

బోధన్‌లో గంజాయి పట్టివేత

బోధన్,జూలై20(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణానికి చెందిన కార్తీక్ అనే వ్యక్తిని ఆదివారం గంజాయి విక్రయిస్తున్నాడనే పకడ్బందీ సమాచారం మేరకు దాడులు నిర్వహించి అతని వద్ద నుంచి 19 గ్రాముల గంజాయి పట్టుకున్నట్లు బోధన్ పట్టణ సీఐ వెంకటనారాయణ తెలిపారు. పట్టణంలోని రేంజల్ బేస్‌ప్రాంతానికి చెందిన కలీంబేగ్ అనే వ్యక్తి వద్ద నుంచి కొని విక్రయిస్తున్నాడని తెలిపారు. ఈ కేసుపై పూర్తి విచారణ చేపుతున్నామన్నారు. కార్తీక్‌పై కేసు నమోదు చేశామన్నారు.

నర్సింహాస్వామి దేవాలయంలో చోరీ

మోర్తాడ్ , జూలై 20 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కస్తూరివాడ శివారులో సుంకెటకు వెళ్లే రోడ్డుపక్కన గల నర్సింహాస్వామి గుడిలో చోరీ జరిగిందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. శనివారం మధ్యాహ్నం చోరీ జరిగినట్లు వారు తెలిపారు. దేవాలయంలోని మంగళసూత్రం, ఐదు తులాల వెండి వస్తువులు, డబ్బులు దొంగిలించినట్లు ఆలయ నిర్వహకులు తక్కూరి బోజన్న ఆదివారం మోర్తాడ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ గుడిలో ఇప్పటి వరకు నాలుగు సార్లు దొంగలు దోచుకున్నట్లు ఆయన తెలిపారు.

23న బంద్ విజయవంతం చేయాలి

బోధన్,జూలై20(ఆంధ్రజ్యోతి): ఈ నెల 23న రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు బంద్‌కు సహకరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 23న పాఠశాలలు, కళాశాలల విద్యారంగ సమస్యల పరిష్కారం, గురుకుల పాఠశాలలో సమస్యలు, పెండింగ్‌లో స్కాలర్ షిప్‌లు, ఫీజురియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు గౌతంకుమార్, నాగరాజు, విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మోర్తాడ్ కేజీబీవీలో స్పాట్ అడ్మిషన్‌లు

మోర్తాడ్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో స్పాట్ అడ్మిషన్‌లు జరుగుతున్నాయని ప్రత్యేకాధికారి ఆర్.స్వప్న తెలిపారు. కస్తూర్బా కళాశాలలో సీఈసీ గ్రూప్‌లో మిగిలి ఉన్న సీట్లను భర్తీ చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవాలని కోరారు. బాలికలు మాత్రమే అర్హులని అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్‌లు తీసుకొని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయానికి రావాలని ప్రత్యేకాధికారిని స్వప్న కోరారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు.

అధ్యాపకులకు దరఖాస్తుల ఆహ్వానం

భీమ్‌గల్ , జూలై 20 (ఆంధ్రజ్యోతి): పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు, కంప్యూటర్ సైన్స్, ఇంగ్లీష్ సబ్జెక్టులను బోధించుటకు అతిథి అధ్యాపకుల నుంచి దఖాస్తులను కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సతీష్ తెఇపారు. పీజీలో 55 శాతం కలిగి ఉండి ఎస్ఈటీ, ఎస్ఈటీ, పీహెచ్‌డి అర్హత గల అధ్యాపకులు ఈ నెల 23వ తేదీ వరకు తమ బయోడేటాలను కళాశాలలో అందించాలని తెలిపారు.

పోస్టులకు దరఖాస్తులు

పెర్కిట్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ప్రిన్సిపాల్ టి.వేణుగోపాల స్వామి తెలిపారు. పీహెచ్‌డీ, నెట్, స్లెట్, సెట్ కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని బోధన అనుభవం కలిగిన వారు సర్వీస్ సర్టిఫికెట్లు జత చేస్తే వెయిటేజీ ఉంటుందని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈనెల 23వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని 24న నిజామాబాద్ గిరిరాజ్ కళాశాలలో ఇంటర్వ్యూ, డెమో నిర్వహిస్తామని తెలిపారు.

పెర్కిట్‌లో శ్రమదానం

ఆర్మూర్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మున్సిపల్ పరిధి, పెర్కిట్‌లోని మజీద్ ఆవరణలో ఆదివారం ఆర్మూర్ మహాత్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మజీద్ ఆవరణ పరిసరప్రాంతాల్లో ముళ్ల పొదలు, పిచ్చిమొక్కలు తీసివేసి చెత్త చెదారాన్ని తొలగించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు సుంకె శ్రీనివాస్ ప్రజలకు సూచించారు.

ఆలయాల పరిశుభ్రత

భీమ్‌గల్ , జూలై 20 (ఆంధ్రజ్యోతి): పట్టణ కేంద్రానికి చెందిన యోగా మిత్ర మండలి ఆధ్వర్యంలో ఆదివారం ఆలయాల పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణ కేంద్రంలోని జంబి గద్దె, నందిశ్వరాలయం, హరిజనవాడ హనుమాన్ ఆలయాల్లోని పరిసరాలను పరిశుభ్రంగా చేశారు. ఈ సందర్భంగా యోగా గురువు అనంత్‌రావు మాట్లాడుతూ ఆరోగ్యమే కాకుండా మానసిక ప్రశాంతత ఆత్మద్మిక యోగా ద్వారా సాధ్యపడుతుందని ఇందులో భాగంగానే సామాజిక దృక్పదంతో ఆలయాల పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో యోగామిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు.

గ్రామ దేవతలకు జలాభిషేకం

భీమ్‌గల్ రూరల్ , జూలై 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బడా భీమ్‌గల్ గ్రామంలో ఆదివారం గ్రామావృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని గ్రామ దేవతలకు గంగాజలాలతో అభిషేకం చేశారు. వర్షాకాలం ప్రారంభం అయి రెండు నెలలు గడుస్తున్నా వరుణుడి జాడ లేకపోవడంతో పంటలు, విత్తనాలు ఎండిపోతున్నాయి. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు మంచిగా ఉండాలని గ్రామంలో ఉన్న పోచమ్మ, మైసమ్మ, ఇంకా అన్ని దేవతలకు డప్పు వాయిద్యాలతో ఊరేగింపుతో వెళ్లి అభిషేకం చేశారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటి అధ్యక్షుడు మోర్తాడ్ బద్రి, రైటర్ వెన్ను ప్రకాష్, కిషన్, సాయిబాబా, అశోక్, సునీల్, రాజ్‌కుమార్, హన్మాండ్లు, చిన్న గంగారాం ఆటో అనిల్ పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపు, ఓటములు సహాజం



బహుమతులు అందజేస్తున్న ఏఎంసీ చైర్మన్

మెండోర , జూలై 20 (ఆంధ్రజ్యోతి): క్రీడా స్ఫూర్తితోనే జీవితంలో రాణించాలని, గెలుపు ఓటములను సమానంగా స్వీకరించే మనస్తత్వం ప్రతివ్యక్తికి అవసరమని క్రీడల్లో ఉండే ప్రధానసూత్రం ఇదేనని వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యం రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో భజరంగ్ దళ్ యూత్ ఆధ్వర్యంలో జరిగిన రెంజర్ల చందు స్మారక జిల్లా స్థాయి అండర్ -16 కబడ్డీ పోటీలు ముగిశాయి. బాలుర విభాగంలో సిన్నాపల్లి ప్రథమ స్థానంలో, ఎంజేపీ ఇందూర్ ద్వితీయ స్థానంలో, బాలికల విభాగంలో గురుకుల ఇందల్‌వాయి ప్రథమస్థానంలో, రాంపూర్ ద్వితీయ స్థానంలో నిలిచాయి. గెలుపొందిన జట్టుకు వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డిలు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కబడ్డీ ప్రధాన కార్యదర్శి కబడ్డీ గంగాధర్, రాజ్‌కుమార్, గంగారెడ్డి, రాజేందర్, అన్వేష్ పాల్గొన్నారు.

సీఎం ను కలిసిన సునీల్‌కుమార్



సీఎంకు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

మోర్తాడ్, కమ్మర్‌పల్లి (ఆంధ్రజ్యోతి): బాల్కొండ నియోజకవర్గ అభివృద్ధి కోసం నియోజకవర్గంలో అత్యవసరంగా చేపట్టబోయే వివిధ అభివృద్ధి పనుల పట్ల వివరించేందుకు ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్ కలిశారు. ఆయనకు చేపట్టబోయే వివిధ పనుల గురించి ఆయన ముందు ప్రస్తావించారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనుల గురించి కూడా ఆయన వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించి బాల్కొండ నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తానని పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయిస్తామని ఇతర సమస్యలను పరిష్కారిస్తామని హామీ ఇచ్చినట్లు సునీల్ కుమార్ తెలిపారు.

మైనంపల్లి హన్మంతరావుపై

బీఆర్‌ఎస్ నాయకుల ఫిర్యాదు



ఏర్గట్లలో ఎస్సైకి ఫిర్యాదు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఏర్గట్ల, జులై 20 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అనుచిత వాఖ్యలు చేసినందుకు గాను మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండలంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై పడాల రాజేశ్వర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ పెట్టిన భిక్షతో రాజకీయంగా పదవులు అనుభవించి కాంగ్రెస్ పార్టీలో చేరి కేటీఆర్‌పై నోటికి వచ్చినట్లు మాట్లాడటం సరి కాదని, తక్షణమే మైనంపల్లి హన్మంతరావుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మరో మారు ఇలాంటి వాఖ్యలు చేస్తే ఊరుకోమని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో భారాసా మండల అధ్యక్షుడు ఎనుగందుల రాజాపూర్ణానందం, మాజీ ఎంపీపీ కొలిప్యాక ఉపేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జక్కని మధుసుధన్, నాగులపల్లి అంజిరెడ్డి, బద్ధం శ్రీనివాస్ రెడ్డి, రొక్కెడ మోహన్, బద్ధం హన్మాండ్లు, బద్ధం ప్రభాకర్, జైనోద్దీన్, లోలపు అశోక్‌లు పాల్గొన్నారు.



ఇళ్లపై కోతుల మంద

కోతులతో భయం భయం

● పెంకుటిళ్లపై రేకులు వేసుకుంటున్న ప్రజలు

బాన్సువాడ రూరల్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో కోతులు వీర విహారం చేస్తూ పెంకుటిళ్లను టార్గెట్‌గా చేసుకుని పెంకులను చెల్లాచెదురుగా పడేయడంతో పాటుగా ఇళ్లలోకి చొరబడి నిత్యావసర సరుకులు, వంట సామాగ్రిని చెల్లాచెదురుగా చేయడమే కాకుండా మనుషులపై దాడులు చేసి ఆస్థినష్టం చేస్తుండటం పట్ల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వర్షాకాలంలో పెంకుటిళ్లను కోతులు ధ్వంస చేయడంతో వర్షాకాలంలో నీరు కురిసి నివాసపు ఇండ్లు కూలిపోయే స్థితికి చేయడం వలన తీవ్ర ఇబ్బందులకు ప్రజలు గురవుతున్నారు.

అడవులను వదలి

గ్రామాల్లోకి చొరబడుతున్న కోతులు..

పూర్వం అడవులకే పరిమితమైన కోతులు గ్రామాల్లోనికి రావడం ప్రజలు అడవుల్లో ఉన్న చెట్లను నరికివేయడం వల్ల అడవుల పక్కన ఉన్న పల్లెల్లో కోతులు గుంపులుగా వస్తుండటంతో గ్రామాల్లో ఉన్న కిరాణ దుకాణాలకు వచ్చే వినియోగదారుల నుంచి వస్తువులను లాకెళ్తున్నాయి. ప్రజలు కోతుల నుంచి రక్షణగా చేపలు పట్టే వలలను సైతం తమ ఇళ్లకు రక్షణగా వాడుతున్నారు.

కోతుల నివాసాలను

ధ్వంసం చేయడం వల్లే గ్రామాల్లోకి...

అడవుల్లో ఉన్న చెట్లను జీవ రాశుల నివాసమైన వాటిని ధ్వంసం చేయడం వల్లె కోతులు గ్రామాల్లోకి చొరబడటం మనం చేసుకున్న తప్పిదమే. పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వాలు మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని కార్యక్రమాలు నిర్వహిస్తున్న మొక్కుబడిగా మొక్కలు నాటుతూ వాటని సంరక్షించడంలో అధికారులు, ప్రజలు విఫలమవు తున్నారు. గత ప్రభుత్వం కోతుల ఆహార కేంద్రాలను ఏర్పాటు చేసి వాటిలో పండ్ల మొక్కలు నాటినప్పటికీ వాటిని సంరక్షించడంతో క్షేత్రస్థాయిలో ప్రభుత్వ అధికారులు విఫలమయ్యారని, కోతులకు తాగునీటి వసతి కోసం అటవీ శాఖ అధికారులు నీటి తొట్టిలు ఏర్పాటు చేసిన వాటిలో నారు నింపకపోవడం వల్ల కోతులు గ్రామాల్లోకి వస్తున్నాయని పలువురు చర్చించుకుంటున్నారు.

కోతుల బెడదను తప్పించుకునేందుకు

పెంకుటిళ్ల స్థానంలో రేకులు..

గ్రామాల్లో పెంకుటిళ్లను కోతులు ధ్వంసం చేస్తుండటంతో గ్రామాల్లోని ప్రజలు గూనపెంకులు తీసివేసి వాటిస్థానంలో రేకులు అమర్చుకుంటున్నారు. రేకులు వేయడం ఖర్చుతో కూడుకున్న పని అయినా కోతుల నుంచి దాడిని తప్పించుకోవడానికి పెంకుటిళ్లపై రేకులను వేయించుకుంటున్నామన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామాల్లో కోతుల బెడద నుంచి ప్రజలను రక్షించేలా చూడాలని పలువురు కోరుతున్నారు.



మాంసం దుకాణాలను తనిఖీ చేస్తున్న మున్సిపల్ కమిషనర్



తడి చెత్త, పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం



వర్షపు నీరు నిల్వ ఉండకుండా జేసీబీలతో డ్రైనేజీలను శుభ్రం చేయిస్తున్న దృశ్యం

పచ్చదనం, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి

- పట్టణ పరిశుభ్రతే లక్ష్యంగా.. వంద రోజుల యాక్షన్ ప్లాన్
- ప్రతీ రోజు ఓ కార్యక్రమంతో ప్రజల్లోకి..
- కొత్త కమిషనర్ రాకతో ఊపందుకున్న కార్యచరణ

బోధన్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వంద రోజుల యాక్షన్ ప్లాన్ ప్రణాళిక బోధన్ మున్సిపాలిటీ పరిధిలో సజావుగా సాగుతోంది. గతంలో కొంత మందకొడిగా ముందుకు సాగిన కొత్త కమిషనర్ జాదవ్ కృష్ణ బాధ్యతలు చేపట్టిన తర్వాత వంద రోజుల ప్రణాళిక ఊపందుకుంది. బోధన్ మున్సిపాలిటీ పరిధిలోని 38వార్డులలో సమస్యలు లేని ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు అధికారులు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు యుద్ధ ప్రతిపాదికన చర్యలు చేపడుతున్నారు. ఈ మేరకు ఒక్కో రోజు ఒక్కో కార్యక్రమంతో ముందుకు సాగుతున్నారు. ఇప్పటికే బోధన్ పట్టణంలో అనేక సమస్యలు ఉన్నాయి. చాలా సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఇటీవల పట్టణ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. పచ్చదనం, పరిశుభ్రతే లక్ష్యంగా విధులు నిర్వహించాలని నూతన కమిషనర్‌ను ఆదేశించారు. బోధన్ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా సంబంధిత అధికారులు వెంట వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. గురువారం స్వయంగా డ్రైనేజీలను ఎమ్మెల్యే పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ప్రతి రోజు పట్టణంలో ఒక కార్యాచరణ పేరుతో వార్డుల్లో తిరుగుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నారు. దోమల నివారణ కోసం రాత్రి వేళల్లో దోమల పిచికారి నిర్వహిస్తున్నారు. తడిచెత్త, పొడి చెత్త వేరు చేసి అప్పగించడంపై ప్రజలకు కాలనీల వారిగా సిబ్బందితో కలిసి అవగాహన కల్పిస్తున్నారు. యాక్షన్ ప్లాన్‌లో భాగంగా మున్సిపాలిటీతో పాటు స్వయం సహాయక సంఘాల గ్రూపుల సహయం తీసుకుని ప్రాంతాల వారిగా రూపకల్పన చేస్తూ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నారు. చెత్త సేకరణ, పరిసరాల పరిశుభ్రతపై స్థానిక ప్రజలకు శానిటేషన్ సిబ్బందితో కలిసి అవగాహన కల్పిస్తున్నారు.

● పచ్చదనం, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి

పచ్చదనం, పరిశుభ్రతపై మున్సిపల్ కమిషనర్, శానిటేషన్ ఇన్స్‌స్పెక్టర్ గణేష్, సిబ్బందితో కలిసి ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. వర్షాకాలంలో ఎక్కడ మురుగు నీరు నిల్వకుండా, వర్షపు నీరు నిల్వ ఉండకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. శానిటేషన్ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తు వారికి కావాల్సిన కిట్లను ఎమ్మెల్యే సహకారంతో అందజేస్తున్నారు. వన మహోత్సవంలో భాగంగా ఖాళీ ప్రదేశాలు, ప్లాట్లలలో ప్రజల భాగస్వామ్యంతో మొక్కలను సైతం నాటుతున్నారు. కుక్కలు, కోతలు నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పిస్తూ వర్షపు నీరు నిల్వ ఉన్న చోట్ల ఆయిల్ బాల్స్ వేసి దోమల నివారణ అరికట్టేందుకు కృషి చేస్తున్నారు. వంద రోజుల ప్రణాళిక కార్యక్రమంలో శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. శానిటేషన్ సిబ్బంది, జవాన్లు పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రతి రోజు కమిషనర్‌తో పాటు మున్సిపల్ డీఈ యోగేష్, ఏఈ శ్రీనివాస్‌తో సంబంధిత అధికారులు పరిశుభ్రతపై పర్యటిస్తున్నారు. హోటళ్లు, రెస్టారెంట్లు, టీస్టాళ్లు, మాంసం దుకాణాలు అపరిశుభ్రంగా కనిపిస్తే జరిమాన విధిస్తూ కొరడా ఝుళిపిస్తున్నారు. కాలనీలలోని ఇళ్ల నుంచి వచ్చే ఆటోల ద్వారా సేకరించిన తడి, పొడి చెత్తను వేరే చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. ఓపెన్ డ్రైనేజీలలో ఘన వ్యర్థాలు చేరకుండా ఇనుప జాలీలు ఏర్పాటు చేస్తున్నారు.

● వ్యాపారులు పరిశుభ్రతను పాటించాలి

మాంసం వ్యాపారులతో పాటు కూరగాయలు, ఇతర వ్యాపారస్థులు తమ దుకాణ సముదాయాల వద్ద తప్పకుండా పరిశుభ్రతను పాటించాలన్నారు. మాంసం దుకాణాల వద్ద ఈగలు అధికంగా వస్తున్నాయన్నారు. మాంసం దుకాణదారులు ఈగలు వాలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ హెచ్చరించారు. పలు దుకాణదారులకు జరిమానలు సైతం విధించారు. మాంసం దుకాణదారులు తప్పకుండా పరిశుభ్రతను పాటించాలన్నారు. చికెన్, ఇతర వ్యాపారస్థులు తమ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో వేయవద్దని చెత్త సేకరణ వాహనాల్లోనే వేయాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పచ్చదనం, పరిశుభ్రతకు సహకరించాలని ప్రణాళిక చర్యలు చేపడుతున్నారు.

సీజనల్ వ్యాధుల బారిన రాజంపేట ప్రజలు

- పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం
- జ్వరాలతో పోరాడుతున్న ప్రజలు
- ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ కరువు
- సమయపాలన పాటించని పంచాయతీ కార్యదర్శులు

రాజంపేట, జూలై 20 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఎక్కడ చూసిన జ్వరం, ఒళ్ళు నొప్పులతో జనం అల్లాడిపోతున్నారు. చాలా వరకు గ్రామీణులు సీజనల్ వ్యాధుల భారిన పడి మంచాన పడుతున్నారు. పల్లె నుంచి పట్నం వరకు ఇదే పరిస్థితి నెలకొంది. గ్రామాల్లో పారిశుధ్య లోపంతో విజృంభిస్తున్న దోమలు, వాతావరణ మార్పులతో జ్వర పీడితులు పెరుగుతున్నారు. మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రులకు రోగులు పరుగులు తీస్తున్నారు. మండలంలోని చాలా చోట్ల దోమకాటు జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారు. డెంగీ, మలేరియా వ్యాధులు వ్యాపిస్తున్నాయి. ప్రజలు రోగాల భారిన పడుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నిరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. రాజంపేట మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ఎక్కడికక్కడ పారిశుధ్య లోపంతో దోమల వ్యాప్తి ఎక్కువవుతుంది. ప్రభుత్వ ఆసుపత్రులలో సిబ్బంది నిర్లక్ష్యవైఖరితో ప్రైవేట్ ఆసుపత్రులకు క్యూకడుతుండడంతో నిర్వాహకులు ఐదు నుంచి పది రోజులు ఇన్ పేషెంట్లుగా చేర్చుకొని రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు రోగుల నుంచి పిండేస్తున్నారు. వాస్తవానికి ఏ పరీక్షలకు ఎంత ధరలు వేస్తున్నారనేది తెలుపుతూ ఆసుపత్రులల్లో బోర్డులు ఏర్పాటు చేయాలి కానీ చాలా ఆసుపత్రులలో ఇవి కనిపించడం లేదు.ఇక మరి కొన్నిచోట్ల జ్వరాలు ఎక్కువగా రావడంతో ఇదే అదునుగా భావించిన కొందరు ఆర్ఎంపీ, పీఎంపీలు ప్రథమ చికిత్స కాకుండా ఇంజక్షన్లు, గ్లూకోస్‌లు ఎక్కించి, మందులు ఇస్తూ అందిన కాడికి దోచుకుంటున్నారు. వచ్చిరాని వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు

రాజంపేట, తలమడ్లలో

పారిశుధ్య నిర్వహణ గాలికి..

రాజంపేట మండల కేంద్రంతో పాటు తలమడ్ల గ్రామంలో పారిశుధ్య నిర్వహణ గాలికి వదిలేశారు. ఈ రెండు గ్రామాలే కాకుండా అనేక గ్రామాలలో పా రిశుధ్య నిర్వహణ తూతూమంత్రంగానే చేపడుతున్నారు. మండలకేంద్రంలోని శివాయిపల్లికి వెళ్లే రోడ్‌లో మురికి కాలువ నిండి దోమలకు ఆవాస కేంద్రాలుగా మారాయి. రోడ్డు పక్కనే మలమూత్ర విసర్జన చేయడంతో అటువైపు వెళ్లే మ హిళలు, స్కూల్ పిల్లలకి దుర్వాసన రావడంతో పాటు ఇబ్బందిగా మారుతుందని గ్రామస్థులు తెలిపారు. గ్రామస్థులు ఎన్ని సార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



రాజంపేట మండల కేంద్రంలో మురికి కాలువల దుస్థితి



తలమడ్ల గ్రామంలో రోడ్డుపక్కన ఉన్న చెత్తా చెదారం

సమయపాలన పాటించని పంచాయతీ కార్యదర్శులు..

గ్రామాలలో ప్రజలకు ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉండాల్సిన పంచాయతీ కార్యదర్శులు సమయపాలన పాటించడం లేదని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఏదో వచ్చామా వెళ్లామా అన్నట్టుగా గంట రెండు గంటలు కాలక్షేపం చేస్తూ మళ్లీ మధ్యాహ్నం లోపు తిరుగు ప్రయాణం చేసి గ్రామస్థులకు అందుబాటులో ఉండడం లేదని ఆరోపిస్తున్నారు. ప్రతీ రోజు పంచాయతీ సిబ్బంది సేవలు చేస్తున్న పూర్తిస్థాయిలో దృష్టి సారించకపోవడంతో గ్రామాల్లో పారిశుధ్యం ఎక్కడికక్కడ పడకేస్తుంది.సిబ్బందికి విధులు అప్పగిస్తు పర్యవేక్షణ చేయాల్సిన పంచాయతీ కార్యదర్శులు విధుల్లో నిర్లక్ష్యం వహించడంతో ప్రజలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక నానా అవస్థలు పడుతున్నారు. ప్రత్యేకాధికారులు ఉన్న వారు సైతం చుట్టం చూపులా వచ్చి వెళ్తున్నారే తప్ప ప్రజల కష్టాలను,సిబ్బంది పనితీరును పర్యవేక్షించడం లేదు. ఇకనైన జిల్లా ఉన్నతాధికారులు దృష్టిసారించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

పేద విద్యార్థినులకు వరం..

కస్తూర్బా పాఠశాలలు

● 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు ఇంగ్లీష్ బోధన

● హాస్టల్ వసతి, పౌష్టికాహారం, నాణ్యమైన విద్య

● అధునాతన వసతులతో డిజిటల్ క్లాస్ రూంలు



మాక్లూర్‌లోని కేజీబీవీ భవనం

మాక్లూర్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కస్తూర్బా స్థానిక విద్యాలయాలు పేద విద్యార్థినులకు వరంగా మారుతున్నాయి. నిరుపేద విద్యార్థులకు విద్యను అందించడంతో వారి భవిష్యత్తు బంగారు బాటలుగా మారుతున్నాయి. ఈ విద్యాలయాల్లో బాలికలకు మాత్రమే ప్రవేశం ఉండగా వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నాయి. 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు అడ్మిషన్లు జరుగుతుంటాయి. ఇంగ్లీష్ మీడియం బోధన ఉండడంతో విద్యార్థుల భవిష్యత్తుకు కస్తూర్బా పాఠశాలలు భరో సాగా నిలుస్తున్నాయి. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని 2017 సంవత్సరంలో 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు చదువులను కొనసాగిస్తూ ఇంగ్లీష్‌లో విద్యా బోధన అందించడంతో విద్యార్థులకు మంచి భవి ష్యత్తు ఏర్పడింది.

జిల్లాలో 29 కేజీబీవీ పాఠశాలలు ..

నిజామాబాద్ జిల్లాలో 29 కేజీబీవీ పాఠశాలలు ఉన్నాయి. నిజామాబాద్ నార్త్ మోర్తాడ్, బోధన్, ఎడపల్లి, ధర్పల్లి, కోటగిరి, ఏర్గట్ల, కమ్మర్‌పల్లి, పెద్ద వాల్గోట్, నందిపేట్, ఇందల్‌వాయి, బాల్కొండ, రెంజల్, నిజామాబాద్ సౌత్, భీమ్‌గల్ నిజామాబాద్, మెండోర, వేల్పూర్, ముప్కాల్, ముగ్గుపాల్, వర్ని, నవిపేట్, మాక్లూర్; జక్రాన్‌పల్లి, డిచ్‌పల్లి, ఆర్మూర్, రుద్రూర్ గ్రామాల్లో పాఠశాలలను నిర్మించారు. ఒక్కో పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు క్లాస్ రూం కు 40 మం ది విద్యార్థుల చొప్పున 200 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.

కేజీబీవీలతో విద్యార్థినులకు ఉజ్వల భవిష్యత్తు..

- స్రవంతి, కేజీబీవీ ప్రత్యేకాధికారి, మాక్లూర్



ఆర్థికంగా వెనుకబడి నిరుపేద బాలికల కోసం ప్రవేశపెట్టిన కేజీబీవీ పాఠశాలలు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలుగా నిలుస్తున్నాయి. నాణ్యమైన విద్యతో పాటు నిపుణులైన అధ్యాపక బృందంతో వందశాతం ఉత్తీర్ణత సాధిస్తున్నాం. అంతేకాకుండా మంచి పౌష్టికాహారాన్ని అందజేస్తున్నాం.



బెటాలియన్‌లో అంతర్గత రోడ్లు రాళ్లు తేలిన దృశ్యం

పోలీస్ బెటాలియన్‌లో అంతర్గత రోడ్లు అధ్వానం

- పట్టించుకోని అధికారులు

డిచ్‌పల్లి, జూలై 20 (ఆంధ్రజ్యోతి): రెండు దశాబ్దాలుగా ఏడో పోలీస్ బెటాలియన్‌లో అంతర్గత రోడ్లు మరమ్మతులు చేపట్టకపోవడంతో కంకర తేలాయి. గుంతలమయంగా మారిన ఈ రహదారులను బాగు చేయాలని పోలీసు అధికారులు, కానిస్టేబుళ్లు, వారి కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ రోడ్లపై వాహనాలు నడపాలంటేనే పోలీస్ కుటుంబాలు జంకుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఈ రోడ్లపై వెళితే అంతే సంగతులు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రోడ్లను బాగు చేయించాలని పోలీసు అధికారులు కోరుతున్నారు.

అధ్వానంగా గ్రామీణ ప్రాంతాల రోడ్లు

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని పంచాయతీరాజ్ అధికారులు

నిజాంసాగర్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల బీటీ రోడ్ల పునర్నిర్మాణం పనులు ప్రభుత్వం చేపట్టలేక పోతుంది. దీంతో రహదారులు గుంతలమయమై అధ్వాన స్థితికి చేరుకున్న పాలకులు, అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. నిజాంసాగర్ మండలం నర్సింగ్ రావుపల్లి, మంగళూరు గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారులను 161 వ రహదారి నుండి బీటీ రోడ్ నిర్మాణాలు 2014-2015 గ్రామీణ ప్రాంతాల రహదారుల నిర్వహణ పథకం కిందట 2014-2015లో దాదాపు మూడు కోట్ల రూపాయల వ్యయంతో 161 రహదారి నుంచి దాదాపు ఐదు కిలోమీటర్లు మేరకు మంగళూరు నర్సింగరావుపల్లి గ్రామాల రహదారులను బీటీ రోడ్ నిర్మాణంతో పాటు గ్రామంలో సిసి రోడ్ నిర్మాణాలు కూడా చేపట్టింది. 2016 సంవత్సరం నాటికి పనులు పూర్తిచేసి జాతికి అంకితం చేశారు. రహదారి నిర్మాణాలు పూర్తయి తొమ్మిది సంవత్సరాలు గడిచిపోయింది. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక మారు బీటీ రోడ్లను పునర్నిర్మాణం పనుల కిందట మరమ్మతు పనులు చేపట్టాల్సి ఉన్నప్పటికీ పంచాయతీ రాజ్ అధికారులు పునర్నిర్మానం పనులకు ప్రతిపాదనలు పంపలేకపోయింది. ఈ నిర్మాణం చేసిన బీటీ రోడ్లు గుంతల మయమై రాక పోకలకు అంతరాయం కలిగిస్తూ ఉన్నప్పటికీ పట్టించుకునే నాధుడే కరువయ్యారని మంగళూరు నర్సింగ్‌రావుపల్లి గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.. 9 ఏళ్ల నుంచి ఏ రహదారుల వెంట ట్రాక్టర్లు వెళుతున్న అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరించారు. ఈ రహదారి బీటీపెక్కులుడి గుంతల పడడంతో వాహనదారులు ప్రజలు అనేక పాట్లు పడుతూనే ఉన్నారు . మంగళూరు నర్సింగ్ రావు పల్లి గ్రామాల ప్రజలు ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవించిన ఫలితం లేకపోయింది ఈ ఈ గ్రామాలు మారుమూల కావడంతో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాల్సి ఉన్నప్పటికీ అధికార యంత్రాంగం ఏ ఒక్కనాడు కూడా రోడ్లను పర్యవేక్షించిన దాఖలాలు లేవని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ ఉన్నారుజ మంగుళూరు నర్సింగ్ రావు పల్లి గ్రామాలకు ప్రధాన రహదారులైన ఇవే కావడంతో గుంత లు పడ్డ ఇదే రహదారిపై వెళ్లాల్సి వస్తుందని గ్రామస్తులు వాపోతున్నారు. పాలకులు, అధికారులు స్పందించి ఈ బీటీ రోడ్ల పునర్నిర్మాణం పనుల కోసం నిధులు కేటాయించి రోడ్లను మరమ్మతులు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



నర్సింగరావు పల్లి రహదారి గుంతలమయమైన దృశ్యం



నర్సింగరావుపల్లి అలుగు సమీపంలో క్రాసింగ్ వద్ద మట్టి రోడ్డును తలపిస్తున్న బీటీ రోడ్డు



మంగళూరు రహదారి బీటీ రోడ్డు పెల్చులూడి గుంతలమయమైన దృశ్యం



నర్సింగరావుపల్లి గంగమ్మ గుడి వద్ద బీటీ రోడ్డు ధ్వంసమైన దృశ్యం

ఇకపై.. ఉపాధ్యాయుల ముఖ హాజరు

(ఐదో పేజీ తరువాయి)

జిల్లాలో 1156 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో సుమారు 6వేల మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. ఇందులో ప్రాథమిక పాఠశాలలు 766 ఉండగా, ప్రాథమికోన్నత పాఠశాలలు 128 ఉన్నాయి. 257 ఉన్నత పాఠశాలలు ఉండగా మొత్తం లక్షకు పైగా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ముఖ హాజరును డీఎస్ఈ-ఎఫ్ఆర్‌సీ విధానంలో అమలు చేస్తున్నారు. ఇదే కాకుండా గురుకులాలు, కేజీబీవీలు, మైనార్టీ సంక్షేమ, మహాత్మజ్యోతిబాపూలే, మోడల్ స్కూల్స్ తదితర పాఠశాలల్లో సైతం విద్యార్థుల ముఖ హాజరుతో పాటు ఉపాధ్యాయుల బయోమెట్రిక్ హాజరు విధానాన్ని అమలు చేస్తున్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా కొంత మంది ఉపాధ్యాయులు మాత్రం విధులకు గైర్హాజరవు అవుతూ సొంత పనులు చేసుకుంటున్నారనే ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వం ఉపాధ్యాయులకు కూడా ముఖ హాజరును అమలు చేయనుంది. ఈ విధానం ద్వారా ఉదయం 9గంటలకు బడి ఆవరణలోనే ఫేస్ రికగ్నైజేషన్ యాప్‌లో ముఖ హాజరును నమోదు చేసుకొని సాయంత్రం 4గంటలకు పాఠశాల ముగింపు సమయంలో మళ్లీ ముఖ హాజరు నమోదు చేయాల్సి ఉంటుంది. నిర్ణీత సమయానికి తప్పనిసరిగా పాఠశాలలోనే యాప్‌ను ఆన్‌చేసి లోకేషన్ ద్వారా ముఖ హాజరు నమోదు చేయాల్సి ఉంటుంది. విద్యార్థుల ముఖ హాజరుతో పాటు ఉపాధ్యాయుల ముఖ హాజరును నమోదు చేసేందుకు ప్రత్యేకమైన యాప్‌ను విద్యాశాఖ అధికారులు రూపొందించేందుకు కసరత్తు చేస్తున్నారు.

డుమ్మా మాస్టర్లకు చెక్ పడేనా..?

ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న కొంత మంది ఉపాధ్యాయుల వల్ల విద్యాశాఖకు చెడ్డపేరు వస్తుంది. లక్షలాది రూపాయల వేతనాలు పొందుతూ కొంత మంది ఉపాధ్యాయులు అనధికారికంగా విధులకు గైర్హాజరు అవుతున్నారనే విమర్శలు ఉన్నాయి. కొంత మంది ఉపాధ్యాయులు అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకాలు చేసి సొంత పనులకు వెళ్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాఠశాలలకు డుమ్మా కొడుతున్న ఉపాధ్యాయులపై ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన అధికారులు చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాలు, మారుమూల గ్రామాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఒప్పందం ప్రకారం ఒకరు వెళ్లి మరొకరు డుమ్మా కొట్టడం మరోరోజు మరొకరోజు వెళ్లడం వంటి ఘటనలు ఎన్నో ఉన్నాయి. కొంత మంది ఉపాధ్యాయులు స్థానికంగా ఉండే యువకులను కొంత డబ్బులు ఇచ్చి తమ స్థానంలో స్కూళ్లకు పంపిన ఘటనలు కూడా ఎన్నో ఉన్నాయి. కొంత మంది ఉపాధ్యాయ సంఘాల నాయకులు సైతం పాఠశాలలకు డుమ్మాలు కొడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వం డుమ్మ ఉపాధ్యాయులకు చెక్ పెట్టేందుకు ప్రవేశపెట్టనున్న ఫేస్ రీకగ్నైజేషన్ హాజరుపై ఉపాధ్యాయ సంఘాల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని ఉపాధ్యాయ సంఘాలు ఈ విధానాన్ని స్వాగతిస్తుంటే కొన్ని ఉపాధ్యాయ సంఘాలు మాత్రం వ్యతిరేకిస్తున్నాయి.

నగర కార్పొరేషన్‌పై కాంగ్రెస్ గురి

(ఐదో పేజీ తరువాయి)

మాజీ పీసీసీ అధ్యక్షుడు డి.శ్రీనివాస్ ఓట మి తర్వాత నగరంలో కాంగ్రెస్ పార్టీ ప్రభావం తగ్గుతూ వస్తుంది. 2014, 2019లో జరిగిన ఎన్నికల్లో బిగాల గణేష్‌గుప్త ఎమ్మెల్యేగా గెలిచారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి నుంచి చివరి క్షణంలో నిజామాబాద్ అర్బన్ నుంచి పోటీ చేసిన షబ్బీర్ అలీ తక్కువ మెజార్టీ ఓట్లతో ఓటమిపాలయ్యారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 59వేల ఓట్లు పోల్ కాగా బీజేపీ ఎమ్మెల్యే ధన్‌పాల్‌కు 72వేల ఓట్లు వచ్చాయి. 13వేల ఓట్ల మెజార్టీతో ధన్‌పాల్ గెలుపొందారు. పార్లమెంట్ ఎన్నికలకు వచ్చేసరికి నగరంలో కాంగ్రెస్ పార్టీ బలపడింది. బీజేపీకి 80వేల ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీకి 97వేల ఓట్లు వచ్చాయి. బీజేపీ కంటే 17వేల ఓట్ల మెజార్టీని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో సాధించింది.

ఆయిల్ పామ్ గెలల విక్రయాలు షురూ

(ఐదో పేజీ తరువాయి)

4200 రూపాయల చొప్పున రైతు ఖాతాల్లో సంవత్సరానికి ఒకసారి జమ చేస్తామన్నారు. ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు చిన్న సన్నకారు ఐదు ఎకరాలలోపు ఉన్నవారికి 90 శాతం రాయితీ, ఎస్సీ ఎస్టీ రైతులైతే 100 శాతం రాయితీ, ఐదు ఎకరాల మీద సాగు చేసేవారు 80 శాతం రాయితీ కింద డ్రిప్ సౌకర్యం పొందవచ్చని తెలిపారు. జిల్లాలో కంపెనీ నర్సరీని చేపూర్‌లో స్థాపించి ఇప్పటికి 5800 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటించారని తెలిపారు. ప్రస్తుతం 36 నెలలు అయినందున ఆయిల్‌పామ్ గెలల రూపంలో కొనుగోలు చేస్తున్నామన్నారు. ఈ గెలల ధర ప్రతినెలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిస్తుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 50మంది రైతుల దగ్గర సుమారు 69 టన్నుల గెలలు కొనుగోలు చేశామని కంపెనీ ప్రతినిధులు తెలిపారు.

వంటా వార్పును విజయవంతం చేయండి

● సీఐటీయూ గౌరవ అధ్యక్షురాలు నూర్జహాన్



మాట్లాడుతున్న జిల్లా గౌరవ అధ్యక్షురాలు నూర్జహాన్

నిజామాబాద్ కల్చరల్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో టీవీఏసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లాలో ఈనెల 22న నిర్వహించతలపెట్టిన వంటా వార్పు విజయవంతం చేయాలని సీఐటీయూ గౌరవ అధ్యక్షురాలు నూర్జహాన్ పిలుపునిచ్చారు. ఆదివారం సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని విద్యుత్ ప్రగతిభవన్ వద్ద 22న వంటావార్పు కార్యక్రమం ఉంటుందని విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఒకే సంస్థలో ఒకే సర్వీస్ రూల్స్ అమలు చేయాలని కోరుతూ విద్యుత్ శాఖలో గత 25 ఏళ్లుగా 20వేల మంది అభ్యర్థిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే విద్యుత్ శాఖలో ఉన్న సమస్యలను తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు నరేష్, మహేష్ జాదవ్, మురళి, ప్రభాకర్, సాయిబాబా, వేణు, తదితరులు పాల్గొన్నారు.

నవోదయకు సిరికొండ విద్యార్థిని ఎంపిక

సిరికొండ, జూలై 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మైలారం గ్రామానికి చెందిన విద్యార్థిని మల్యాల మేఘన నవోద విద్యాలయంలో ఆరో తరగతిలో చేరడానికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సయ్య తెలిపారు. ఐదవ తరగతి చదువుతూ ప్రవేశ పరీక్ష రాయగా అందులో అత్యధిక మార్కులు సాధించి అర్హత సాధించినట్లు హెచ్‌ఎం నర్సయ్య తెలిపారు. ఆదివారం సాయంత్రం మేఘనకు మెమొంటోను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగారెడ్డి, మేఘన తండ్రి సుమన్ పాల్గొన్నారు.

అంత్యక్రియల్లో పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే

మోపాల్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): నగరంలోని గూపన్‌పల్లి గ్రామ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు దుద్దు లింగం ఆదివారం మధ్యాహ్నం అకస్మాత్తుగా మృతి చెందారు. ఆయన అంత్యక్రియలు ఆదివారం సాయంత్రం గ్రామంలో జరిగాయి. అంత్యక్రియల్లో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డితో పాటు నుడా చైర్మన్ కేశవేణు, ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ చంద్రశేఖర్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, భోజన్న, బాగారెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి, సాయరెడ్డి, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గూపన్‌పల్లి, ముబారక్‌నగర్ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

ఊరూరా బోనాల పండుగ

» జిల్లా వ్యాప్తంగా పలు కుల సంఘాల ఆధ్వర్యంలో బోనాల జాతర



మంచిప్పలో బోనాలతో వెళ్తున్న గ్రామస్తులు



మెడికల్ కళాశాలలో బోనాల ఊరేగింపు



గాంధీగంజ్‌లో బోనాల పండుగ



నగరంలో చేపల వలతో బోనాల ఊరేగింపు

నిజామాబాద్ కల్చరల్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): పాడి పంటలతో సల్లగా చూడు అని అమ్మవారిని వేడుకుంటూ ప్రతియేటా ఆషాఢమాసంలో సమర్పించుకునే బోనాలను ఊరూరా ఘనంగా జరుపుకొన్నారు. ఆదివారం అమ్మవారికి ప్రీతికరమైనది కావడంతో పెద్ద ఎత్తున మహిళలు బోనాలను సమర్పించుకున్నారు. జిల్లా కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో చివరి ఆదివారం కావడంతో పెద్ద ఎత్తున బోనాల జాతరను నిర్వహించారు. నగరంలోని గాండ్ల యువజన సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగ ఘనంగా సాగింది. సిర్నాపల్లి గడి వద్దగల సంఘం ఆధ్వర్యం నుండి బోనాలను నెత్తిన పెట్టుకొని మహిళలు ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నుడా చైర్మన్ కేశవేణు హాజరయ్యారు. కార్యక్రమంలో రాజు, మనోహర్, అశోక్, కొండపాక రాజేష్, చిట్టిపార్థసారథి పాల్గొన్నారు. అలాగే స్థానిక బోయి గల్లి, వీక్లీమార్కెట్ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలను నెత్తిన పెట్టుకోగా సభ్యులు చేపల వలతో బోనాలకు స్వాగతం పలికారు. పలు వీధుల గుండా ఊరేగించి పోచమ్మ గల్లిలోగల అమ్మవారికి సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు నవాబ్ నాగరాజు, మిథున్, ఓంప్రకాశ్, రాజు, కిషన్, గంగాధర్, నారాయణ, శ్రీనివాస్, దేవేందర్, రాజు, నాగరాజు పాల్గొన్నారు. నగరంలోని కోటగల్లి మైసమ్మ వీధిలోగల అమ్మవారికి బోనాలను ఘనంగా సమర్పించుకున్నారు. కార్యక్రమంలో పద్మశాలీ మహిళా సంఘ రాష్ట్ర అధ్యక్షురాలు రాజేశ్వరి, లక్ష్మీబాయి, జయ, పాల్గొన్నారు. నగరంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో బోనాల జాతరను నిర్వహించారు. కార్మికులు ఆసుపత్రి నుంచి బోనాలను నెత్తిన పెట్టుకొని మెడికల్ కళాశాలలో బంగారు మైసమ్మ వరకు బోనాలను ఊరేగించి సమర్పించుకున్నారు. ఊరేగింపులో శివసత్తుల విన్యాసాలు, డప్పు వాయిద్యాలతో ఊరేగింపు సాగింది. కార్యక్రమంలో ఏఐటీయూసీ యూనియన్ నాయకులు ఓమయ్య, సుధాకర్, భాగ్యలక్ష్మి, షైమది, స్వరూప, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు. నగరంలోని గాంధీగంజ్ రిటైల్ కూరగాయల వర్తకుల సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓమయ్య ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు లింగం, కార్యదర్శి ప్రసాద్, కోశాధికారి సాయిలు, రాజు, సత్యనారాయణ, కృష్ణ, అశోక్, మల్లేష్, సలీమ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దిల్‌రాజు

అమెరికాలో బోనాలు..

నిజామాబాద్ కల్చరల్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): ఆషాఢమాసాన్ని పురస్కరించుకొని తెలంగాణ సంస్కృతి సంప్రదాయాన్ని ప్రతిబింబించే విధంగా అమెరికాలో బోనాల పండుగను తెలుగు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు బోనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాల ఊరేగింపు జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ చలనచిత్ర, టీవీ, థియేటర్స్ అభివృద్ధి సంస్థ చైర్మన్ దిల్‌రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దిల్‌రాజు మాట్లాడుతూ.. ప్రపంచంలో తెలుగు ప్రజలు ఎక్కడ ఉన్నా బోనాలను సమర్పించుకోవడం ఆనవాయితీగా పెట్టుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.

మంచిప్పలో ..

మోపాల్: మండలంలోని మంచిప్పలో ఆదివారం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగను నిర్వహించారు. గ్రామం నుంచి తల్లి గండి మైసమ్మ వరకు బోనాలతో వెళ్లి అమ్మవారికి మొక్కులను తీర్చుకున్నారు. కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షుడు వెంకట్రాం నాయక్, రైటర్ గుండుల శ్రీనివాస్, మోహన్‌రెడ్డి, సాయరెడ్డి, నర్సరెడ్డి, ప్రవీణ్, అశోక్, సంగయ్య, వెంకటి, జగదీశ్ యాదవ్, అజీమ్, సాయిలు, గుండ్ల శ్రీను, శంకర్, నరేందర్, గొల్లశ్రీను, గాంధారిశ్రీను, రాజేష్, సాయిరాం, ముత్యంరెడ్డి పాల్గొన్నారు



అమ్మవారికి పూజలు చేస్తున్న పీసీసీ అధ్యక్షుడు

లాల్‌దర్వాజ బోనాలలో పీసీసీ అధ్యక్షుడు

నిజామాబాద్ కల్చరల్: హైదరాబాద్‌లోని లాల్‌దర్వాజ సింహవాహిని అమ్మవారి బోనాల జాతరలో పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ పాల్గొన్నారు. ఆదివారం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. ప్రజలందరూ అమ్మవారి అనుగ్రహంతో చల్లగా ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురవాలని వేడుకున్నారు.

రామడుగులో..

ధర్పల్లి: మండలంలోని ప్రాజెక్టు రామడుగులో ఆదివారం బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు. విజ్ఞాన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు. వ్యాధులు ప్రబలకుండా పాడిపంటలు సమృద్ధిగా పండాలని గ్రామదేవతలకు పూజలు చేసి పండుగను నిర్వహించారు.



గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో



కోటగల్లిలో బోనాల ఊరేగింపు



బోనంను నెత్తిన పెట్టుకున్న మహిళలు



రామడగులో బోనాల ఊరేగింపు..

23న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలి



నగరంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థి సంఘ నాయకులు

సుభాష్‌నగర్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని బుధవారం నిర్వహించనున్న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం గాంధీ చౌక్ నుంచి ధర్నాచౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాల, కళాశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను, స్కాలర్‌షిప్, బెస్ట్ అవలేబుల్ స్కూల్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, లెక్చరర్లు, ఎంఈవో, డీఈవో పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఉచిత బస్సు పాస్‌లను అమలు చేయాలన్నారు. ఈ ర్యాలీలో వామపక్ష నాయకులు రాచకొండ విఘ్నేష్, రఘురాం, రాజేశ్వర్, అనీల్, రాజశేఖర్, సతీష్, దినేష్, ఆజాద్, గణేష్, అషూర్, వినోద్, సుజన్, మనోజ్, గబ్బర్‌సింగ్, రమేష్, గోపాల్‌సింగ్, గణేష్‌సింగ్, యశ్వంత్, సూర్యపాల్, నీరజ్, మధు, సాయి, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

● పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు



ధర్పల్లి, జూలై 20 (ఆంధ్రజ్యోతి): ప్రమాదం జరిగితే కానీ విద్యుత్ సిబ్బంది పట్టించుకునే విధంగా లేరని ధర్పల్లి గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోగల గోసంగి కాలనీలో ఇనుప విద్యుత్ స్తంభం తుప్పుపట్టి పడిపోవడానికి సిద్ధంగా ఉంది. అయినప్పటికీ విద్యుత్ అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడటం లేదు. పలుమార్లు విద్యుత్ స్తంభాన్ని మార్చాలని విద్యుత్ సిబ్బందికి విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విద్యుత్ స్తంభం ధర్పల్లి టౌన్ ఫీడర్ ఉండటంతో ఈ స్థంభం గుండా విద్యుత్ సరఫరా అవుతుంది. ప్రధాన సమస్య అయినప్పటికీ విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల విద్యుత్ స్తంభం పడిపోవడానికి సిద్ధంగా ఉంది. చిన్న పిల్లలు అటువైపు వెళితే ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. ఇప్పటికైనా విద్యుత్ సిబ్బంది తుప్పు పట్టిన స్తంభాన్ని తొలగించి కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

జిల్లా వెయిట్ లిఫ్టింగ్ కార్యవర్గం ఎన్నిక

» అధ్యక్ష, కార్యదర్శులుగా గాండ్ల లింగం, అబ్బపూర్ రవీందర్‌లు ఏకగ్రీవంగా ఎన్నిక

సుభాష్‌నగర్, జూలై 20 (ఆంధ్రజ్యోతి): జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ నూతన అధ్యక్ష , కార్యదర్శులుగా గాండ్ల లింగం, అబ్బపూర్ రవీందర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీవోస్ భవనంలో ఆదివారం అసోసియేషన్ ఎన్నికలను నిర్వహించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా సీనియర్ న్యాయవాది బొబ్బిలి చిన్నారెడ్డి వ్యవహరించారు. కోశాధికారిగా ఆకుల నాగరాజు, ఉపాధ్యక్షులుగా బంటు బలరాం, యెండల స్వప్న, సంయుక్త కార్యదర్శిగా అబ్బయ్య, శ్యామల, కార్యవర్గ సభ్యులుగా విజయ్ మోరె, రాజేశ్వర్, నరేష్, శివ కృష్ణ, అఖిల్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు గాండ్ల లింగం, అబ్బపూర్ రవీందర్‌లు మాట్లాడుతూ.. జిల్లాలో వెయిట్ లిఫ్టింగ్ క్రీడకు అవకాశాలు కల్పించి క్రీడాకారులను అభివృద్ధి పథంలో తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. త్వరలో పూర్తి కార్యవర్గాన్ని ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడహక్ కమిటీ సభ్యులు బొబ్బిలి నర్సయ్య, సుధాకర్, వినోద్, గంగాధర్, పరిశీలకులుగా హన్మంత్‌రాజ్, జిల్లా క్రీడల శాఖ పరిశీలకులుగా మీసాల ప్రశాంత్, ఒలంపిక్ అసోసియేషన్ పరిశీలకులుగా రమేష్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పీడీపీటీ అసోసియేషన్ అధ్యక్షులు నాంచారి శ్రీనివాస్, నెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు గొట్టిపాటి వెంకటేశ్వర్‌రావు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



ఆలయంలో నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు


పోలేరమ్మ విగ్రహం

ఘనంగా పోలేరమ్మ జాతర

● బోనాలను సమర్పించిన మహిళలు

డిచ్‌పల్లి, జూలై 20 (ఆంధ్రజ్యోతి): డిచ్‌పల్లి మండలంలోని ధర్మారం(బి) గ్రామంలో ఆదివారం పోలేరమ్మ బోనాలను అంగరంగ వైభవంగా మహిళలు ఊరేగింపు నిర్వహించారు. మంగళ హారతులు, డప్పువాయిద్యాలతో పోలేరమ్మకు బోనాలను సమర్పించారు. అంతకుముందు జలాభిషేకం, పంచామృత అభిషేకాలు నిర్వహించారు. ఇలా చేయడం వల్ల గ్రామంలో పాడిపంట, పశువులు, మనుషులు ఆయురారోగ్యాలతో ఉంటారని నమ్మకం. ఈ వేడుకల్లో చిన్న, పెద్ద తేడా లేకుండా అందరూ పండుగ వాతావరణంలో పాలుపంచుకున్నారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ నిర్వాహకులు రావుల బ్రహ్మానందం, నాయుడు ఆంజనేయులు, నాగార్జున, నాగేశ్వర్‌రావు, పిచ్చేశ్వర్‌రావు, గ్రామస్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు

చికెన్ ధరలు



రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.220	రూ.270	రూ. 290
వెన్‌కాబ్(కిలో)	రూ.230	రూ.280	రూ. 300



బంగారం ధరలు



బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.98,900	రూ.91,300	రూ.1170

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్క్రీన్-1 : సూపర్ మ్యాన్ (11.00, 7.55)
: ఎఫ్-1 ది మూవీ (1.50)
: జురాసిక్ వరల్డ్ (ఇంగ్లీష్) (5.05)
: జూనియర్ (10.45)
స్క్రీన్-2 : సైయ్యారా (హిందీ) (10.10, 1.20, 4.30, 7.40, 10.50)
స్క్రీన్-3 : జూనియర్ (11.00, 2.10, 7.30)
: స్మర్ఫ్స్ (ఇంగ్లీష్) (5.20)
: క్నోవాట్ యు డిడ్ లాస్ట్ సమ్మర్ (ఇంగ్లీష్ (10.40)
స్క్రీన్-4 : స్మర్ఫ్స్ (ఇంగ్లీష్) (11.35)
: మై బేబి (1.45, 7.20)
: కొత్తపల్లిలో ఒకప్పుడు (4.40, 10.15)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : జూనియర్ (1.30, 4.30, 7.20, 10.00)
స్క్రీన్-2 : జూనియర్ (11.00)
: కొత్తపల్లిలో ఒకప్పుడు (1.50, 4.40, 10.30)
: మై బేబి (7.30)
స్క్రీన్-3 : కొత్తపల్లిలో ఒకప్పుడు (11.00, 7.30)
: మై బేబి (1.30)
: సూపర్ మ్యాన్ (4.30, 10.20)

దేవి : జూనియర్ (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : ఏం మాయ చేసావే (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : మై బేబి (11.15, 2.15, 6.15, 9.15)
లలితామహాల్: కొత్తపల్లిలో ఒకప్పుడు (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్